ఆలయాభివృద్ధికి నిధులు కేటాయించాలి

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 19 : ఉ మామహేశ్వర ఆలయాభివృద్ధికి నిధులను కేటా యించాలని కోరుతూ శనివారం హైదరాబా డ్‌లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. భోగమహేశ్వరం పంచలింగాల నిర్మాణ ఏర్పాటుతో పాటు కల్యాణ మండపం నిర్మాణం ఆంజ నేయ స్వామి నూతన ఆలయ నిర్మాణాలకు నిధులను కేటా యించాలని కోరారు. ఉమామహేశ్వర ఆలయాభివృద్ధికి పర్యాటక శాఖ నుంచి ని ధుల విడుదలకు సానుకూలంగా స్పందిం చి ఆలయ అభివృద్ధికి తన తోడ్పాటును అందిస్తానని మంత్రి హామి ఇచ్చినట్లు చైర్మ న్ తెలిపారు. కార్యక్రమంలో పాలక మండ లి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 19 : రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రైతుల అభివృద్ధికి నిత్యం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తూడుకుర్తి గ్రామంలో రైతు సంక్షేమ సమితి అభినందన సభకు సంబంధిం చి పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. రైతులకు రూ.2ల క్షల రుణమాఫీ చేసినం దకు రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వ హిస్తున్నందునా సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లేశ్, అచ్చంపేట నియోజకవర్గం ఇన్‌చార్జి వెంకటయ్య పాల్గొన్నారు.

కళాశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

తరగతి గదులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కల్వకుర్తి, అక్టోబర్ 19 : కల్వకుర్తి పట్టణంలోని మోడల్ డిగ్రీ కళాశాలను శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి తనిఖీ చేశారు. కళాశాలలో జాతీయ సేవా పథకం కార్యక్రమంలో పాల్గొన డానికి వచ్చిన ఎమ్మెల్యే కళాశాల, బాలికల వసతి గృహాలను పరి శీలించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారిణిగా రజిని నియామకం

అమ్రాబాద్, అక్టోబర్ 19 : మండల నూతన ప్రత్యేక అధికారిణిగా డాక్టర్ రజిని ఏడీ ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ద్వారా శనివారం పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యాలయ సిబ్బంది బొకేలతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైనందున అన్నిరంగాల్లో అన్నివర్గాల వారికి మేలుచేసే విధంగా అధికారులందరూ పని చేయాలని ఆమె సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలను సందర్శించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో తాగునీటి సమస్య, ప్రహరీని నిర్మించాలని కోరారు. ఉన్నత పాఠశాలలో కాంపౌండ్ కూలి పోయిందని దానిని పునర్ నిర్మించాలని కోరారు. పాఠశాల సమయం ముగిసిన తర్వాత గ్రామానికి చెందిన ఇతరులు పాఠశాలలోకి వచ్చి అసాంఘిక కార్యకలాపాలు చేపడు తున్నట్లు, ఈ విషయంలో ఎస్సైకి పెట్రోలింగ్ నిర్వ హించాలని ఆమె తెలిపారు. అదేవి ధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటయ్య, ఎంఈవో బాలకిషన్, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ సభను విజయవంతం చేయాలి

వెల్దండ, అక్టోబర్ 19 : ఈనెల 24వ తేదీన జరిగే పీడీఎస్‌యూ అర్ధశ తాబ్దోత్సవ సభను విజయవంతం చేయాలని పీడీఎస్ రాష్ట్ర నాయకుడు సంతోష్ పిలు పునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంతోష్ ఆధ్వర్యంలో గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే విద్యార్థి ప్రదర్శన ర్యాలీ, ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే సభను విద్యార్థులు, మేధా వులు, ప్రగతిశీల ప్రజాస్వామిక వాదులు పెద్దెత్తున పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోపా ల్ రావు, సిబ్బంది వెంకటస్వామి, శివ, విద్యార్థులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, **PATANGE BALA KRISHNA RAO**, S/o: **PATANGE NARAYANA RAO**, R/o: 3-8-15/1, Ravindra Nagar, Mahabub Nagar -509001, Changed my name as **PATANGE BALA KISHAN RAO**
NT-MBNR

WANTED
★**Req. Cashier, Female Waiter,** South Indian Lunch & Tandoori Master, Housekeeping for Restaurant @ AS Rao Nagar. 9393123493, 7995900498.
NT-334839-All

WANTED PLOTS
★**హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ,** పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

డిసెంబర్‌లో లోక్ అదాలత్

- అధికంగా కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 19: జాతీయలోక్ అదాలత్‌ను పురస్కరించుకొని డిసెంబర్‌లో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు రాజీ కుదిరి పరిష్కారమయ్యేలా కృషి చేయాలని న్యాయ సేవాసాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి రాజేశ్‌బాబు పిలుపునిచ్చారు. శనివారం నాగర్‌కర్నూల్ కోర్టు కాంప్లెక్స్‌లో డిసెంబర్‌లో నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌పై నిర్వహించిన కోఆర్డినేషన్ సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇంకా 13,762 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, అందులో భూతగాదాలకు సంబంధించి 6,236 కేసులు పెండింగ్‌లో ఉండగా, క్రిమినల్ కేసులకు సంబంధించి 7,526 కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. డిసెంబర్‌లో నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగపర్చుకొని ఎన్నో ఏండ్లుగా పరిష్కారం కాని కేసులను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పోలీసులకు, వివిధ శాఖల అధికారులకు సూచించారు. గత సెప్టెంబర్ 29వ తేదీన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 20,071 కేసులను పరిష్కరించనున్నారు. డిసెంబర్‌లో నిర్వహించే లోక్ అదాలత్‌కు అధికసంఖ్యలో కక్షిదారులు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. కోర్టుల నుంచి సమన్లు అందుకున్న వ్యక్తులను కోర్టులో హాజరు పరిచే బాధ్యత పోలీసులపై ఉంటుందని తెలిపారు. కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ పోలీసులు, న్యాయవాదులు అన్ని శాఖల అధికారులు లోక్ అదాలత్‌కు సహకరించాలన్నారు.

ప్రతి ఒక్క సామాన్య వ్యక్తికి న్యాయం అందేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ గాయత్రి, న్యాయవాదులు, సీఐలు, ఎస్సైలు, పీపీలు, పోలీసులు పాల్గొన్నారు.

విద్యార్థినులు లక్ష్యంతో చదవాలి

ఉప్పునుంతల : సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

వెల్దండ, అక్టోబర్ 19 : విద్యార్థినులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వెల్దండ మండల విద్యాధికారి చంద్రుడు అన్నారు. శనివారం వెల్దండ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో ముఖాముఖీ మాట్లాడారు. విద్యార్థినులకు మెరుగైన విద్యనందించి భవిష్యత్ తరాలకు బాటలు వేసేందుకు తమవంతు కృషి చేస్తామని, అందుకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ అధికారి జోసేఫ్, సెక్టోరియల్ అధికారి వెంకటయ్య, జీసీడీవో శోభారాణి, ప్రిన్సిపాల్ ప్రవంతి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భారతమ్మ ఉన్నారు.

పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలి

చారకొండ, అక్టోబర్ 19: తమ పిల్లలపై వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జీహెచ్ఎం భగవాన్‌రెడ్డి సూచించారు. శనివారం మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో పీటీఎం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, పిల్లల నడవడికపై దృష్టి పెట్టాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అదేవిధంగా పాఠశాలలో ఇద్దరూ స్కావెంజర్లను నియమించిన్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, అక్టోబర్ 19 : విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని ఎంఈవో చంద్రశేఖర్ అన్నారు. శనివారం తాడూర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఎంఈవో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పిల్లలపై ఉపాధ్యాయులకు ఎంత బాధ్యత ఉంటుందో అంతే బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఖాలిక్, ఉపాధ్యాయులు రామస్వామి, గోపి, శ్రీనివాసులు, శ్యామల, వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్/అచ్చంపేటరూరల్, అక్టోబర్ 19 : తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని పాఠశాల హెచ్ఎం జీవన్‌కుమార్ అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలో జెడ్పీఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులపై ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రులు కూడా ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విస్తృతంగా ఎక్సైజ్ దాడులు

- 820 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
- ఐదుగురిపై కేసులు నమోదు

కల్వకుర్తి, అక్టోబర్ 19 : కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ, హైదరాబాద్ ఎస్టీఎఫ్ బీటీం, మహబూబ్‌నగర్ ఎన్‌ఫోర్స్‌మెంట్, నాగర్‌కర్నూల్ డీటీఎఫ్ టీం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కల్వకుర్తి పట్టణం తోపాటు మండలంలోని తర్నికల్ తండా, జేపీనగర్ తండా, ఊర్కొండ మండలం రెడ్యా తండాల్లో దాడులు నిర్వహించారు. దాడుల్లో 23 లీటర్ల సారా, 30 కిలోల పట్టిక స్వాధీనం చేసుకున్నారు. 820 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఐదుగురిపై కేసులు నమోదు చేసి, అందులో ముగ్గురిని అరెస్ట్ చేశామని ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. దాడుల్లో ఎన్ ఫోర్స్‌మెంట్ సీఐ బాలకృష్ణారెడ్డి, డీటీఎఫ్ సీఐ రాజ్యలక్ష్మీ, ఎస్సైలు అరుణ, సతీశ్‌రెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 19 : ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సపొందుతూ మృతి చెందిన ఘటన చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొల్లాపూర్ మండలం చుక్కాయిపల్లి నుంచి తాడూరు వెళ్తున్న బులేరో వాహనంలో శరత్‌కుమార్(17) ప్రయాణిస్తుండగా వాహనం పెద్దకొత్తపల్లి సమీపంలోని పీఎంఆర్ గార్డెన్ వద్ద అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో తీవ్రంగా గాయపడిన అతన్ని నాగర్‌కర్నూల్ జనరల్ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఏఎస్సై రాంచంద్రయ్య తెలిపారు. మృతుడి తండ్రి భానుప్రకాశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రేషన్‌బియ్యం పట్టివేత

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 19 : రేషన్ బియ్యాన్ని పట్టుకున్న ఘటన శనివారం మండలంలో చోటుచేసుకున్నది. మండల పరిధిలోని మరికల్‌కు చెందిన వీర భద్రయ్య తన ఆటోలో రేషన్‌బియ్యం తరలిస్తుండగా సాతాపూర్ సమీపంలో పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పట్టుకున్న బియ్యాన్ని ఎన్ ఫోర్స్‌మెంట్ డీటీ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

ఎంఈవోగా భాస్కర్‌శర్మ

కోడేరు, అక్టోబర్ 19 : కోడేరు మండల విద్యాధికారిగా భాస్కర్‌శర్మ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎంఈవోగా విధులు నిర్వహించిన భాస్కర్‌రెడ్డి నాగర్‌కర్నూల్ మండల ఎంఈవోగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో మండలంలోని రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌శర్మను ఇన్‌చార్జి ఎంఈవోగా బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు భాస్కర్‌శర్మ స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించారు.

బిజినేపల్లి ఎంఈవోగా రఘునందన్

బిజినేపల్లి, అక్టోబర్ 19: బిజినేపల్లి మండల ఇన్‌చార్జి విద్యాధికారిగా రఘునందన్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉన్న ఎంఈవో భాస్కర్‌రెడ్డి బదిలీపై నాగర్‌కర్నూల్‌కు వెళ్లగా ఆయన స్థానంలో వెల్గొండ గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న రఘునందన్‌కు డీఈవో బాధ్యతలు అప్పగించారు.

పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 19 : పెద్దకొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌ను శనివారం డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్ తనిఖీ చేశారు. మండలానికి సంబంధించిన క్రైమ్ రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో ప్రజలు ఘర్షణలకు పాల్పడకుండా శాంతియుతంగా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఇటీవల కాలంలో సెల్‌ఫోన్ ద్వారా పలు రకాల మెసెజ్‌లు వస్తున్నాయని, వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కొత్త వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.

ఏరియర్స్, పెంచిన వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 19: నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ ఏరియర్స్, పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఎదుట సమ్మెకు దిగారు. సమస్యలను పరిష్కరించక పోతే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులకు 8 గంటల పనిదినాన్ని అమలు చేయాలని, ప్రభుత్వం జారీ చేసిన జీవోల ప్రకారం వేతనాలు చెల్లించాలని, రూ.కోటి అవినీతిపై వెంటనే సమగ్ర విచారణ జరిపించాలన్నారు. నిధుల అవకతవకలపై కలెక్టర్, ఎమ్మెల్యే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ అవినీతి అడ్డాగా మారిందని, కార్మికులకు ఇవ్వాల్సిన ఏరియర్స్, పెంచిన వేతనాలు ఇవ్వకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఏరియర్స్ చెల్లించడానికి బడ్జెట్ లేదని కుంటిసాకులు చెబుతూ పబ్బం గడుపుతున్నారన్నారు. వేతనాలను సమానంగా చెల్లించకుండా ఇష్టానుసారంగా ఇస్తున్నారని, మున్సిపాలటీ అంతా దోపిడీకి నిలయంగా మారిందన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి గీత, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, బీముడు, వెంకట్రాములు, శేఖర్, హుస్సేన్, భాను, శంకర్, రమేశ్, బాలరాజు, కుర్మయ్య, భాష, వెంకటయ్య, బాలస్వామి, కృష్ణయ్య, ఎల్లమ్మ, లక్ష్మమ్మ, వెంకటమ్మ, బాలమ్మ, అలివేల కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా పనులు పూర్తి చేయాలి

- మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

పనులు పరిశీలిస్తున్న ఎడ్మ సత్యం

కల్వకుర్తి, అక్టోబర్ 19 : నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కాంట్రాక్టర్‌లకు సూచించారు. టీయూఎఫ్‌ఐడీసీ నిధులతో కల్వకుర్తి మున్సిపాలిటీలో 2, 15వ వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను శనివారం ఆయన పరిశీలించారు. అభివృద్ధి పనులు విషయంలో నిరంతర పర్యవేక్షణ అవసరమని, అందుకు సంబంధిత ఏఈ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. కాలనీల్లో ఏ సమస్య ఉన్న వెంటనే మున్సిపాలిటీ దృష్టికి తీసుకురావాలని కాలనీవాసులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సూర్యప్రకాశ్‌రావు, శ్రీనివాసులు, మధు, మాజీ సర్పంచ్ ఆనం డ్కుమార్, మురళి, షానవాజ్‌ఖాన్, శ్రీకాంత్, జంగయ్య, రవి, ఏఈ షబ్బీర్ అహ్మద్ పాల్గొన్నారు.

త్వరలో సమస్యలను పరిష్కరిస్తాం

- మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 19 : ఈ నెల అక్టోబర్ 16వ తేదీన ప్రచురించిన 'గమ్యస్థానానికి దారేది' అనే శీర్షికతో అధికారులు స్పందించి శనివారం సాయినగర్‌లోని పలు కాలనీలను మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ పరిశీలించారు. అదేవిధంగా రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా గుంతలుగా ఉన్న రోడ్డును పరిశీలించి వాటిని త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అచ్చంపేటలో తప్పిపోయి ఉప్పునుంతలలో ప్రత్యక్షం

వెంకటేశ్వర్లు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 19 : అచ్చంపేట పట్టణంలోని బంధువుల ఇంట్లో గృహప్రవేశానికి వచ్చి దారితప్పి ఉప్పునుంతల మండలంలో ప్రత్యక్షమైన ఘటన శనివారం రాత్రి చోటు చేసుకున్నది. ఎస్సై రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కత్తుల వెంకటేశ్వర్లు(75) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాచర్ల నుంచి వారి బంధువుల ఇంటికి ఈనెల 18న అచ్చంపేటలో గృహ ప్రవేశానికి వచ్చాడు. టీ తాగి వస్తానని మహేంద్రనగర్ నుంచి బయలుదేరి తిరిగి ఇంటికి రాలేదని వెంకటేశ్వర్లు మనవడు వంశీ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేయగా, శనివారం రాత్రి ఉప్పునుంతలలో వెంకటేశ్వర్లు ప్రత్యక్షమైనట్లు ఎస్సై తెలిపారు. అనంతరం ఉప్పునుంతలకు పోలీస్ సిబ్బందిని పంపించి కుటుంబ సభ్యులకు వెంకటేశ్వర్లును అప్పగించారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కొల్లాపూర్, అక్టోబర్ 19 : ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు భారీగా నష్ట పోయాలని వారిని ఆదుకోవాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ముక్కిడిగుండం, నార్లాపూర్, మొలచింతలపల్లి గ్రామాల్లో నష్ట పోయిన పంటలను సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. ఒక్కొక్కరైతు సగటున రూ.25వేల నుంచి రూ.30వేల వరకు నష్ట పోయినట్లు తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ కార్యాలయంలో ఏవో చిన్న హుస్సేన్ పంట నష్ట పోయిన వివరాలను ప్రభుత్వానికి నివేదించాలని వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో వెంకటస్వామి, రాముడు, శంకరయ్య, గోపాల్, చంద్రు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 19 : కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ అర్ధ శతాబ్దోత్సవ వేడుకల పోస్టర్‌ను పీడీఎస్‌యూ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఏర్పడి యాభై సంవత్సరాలు పూర్తైన సందర్భంగా హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని సంఘం నాయకులు కోరారు. కార్యక్రమంలో అధ్యాపకుడు సదానందంగౌడ్, సంఘం నాయకులు సంతోష్, రామ్, సాయి, కార్తీక్, అర్జున్ ఉన్నారు.

జాతీయ స్థాయి యోగా క్రీడలకు గురుకుల విద్యార్థుల ఎంపిక

కల్వకుర్తి, అక్టోబర్ 19 : హిమాచల్ ప్రదేశ్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి యోగా క్రీడలకు కల్వకుర్తి జేపీ నగర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అంబయ్య తెలిపారు. 10వ తరగతికి చెందిన అఖిల్, 7వ తరగతికి చెందిన చరణ్, 6వ తరగతికి చెందిన సంజయ్, 5వ తరగతికి చెందిన మణిదీప్ రాష్ట్రస్థాయి యోగా క్రీడల్లో ప్రథమ స్థానం సాధించి జాతీయ స్థాయికి ఎంపిక యారని ప్రిన్సిపాల్ వివరించారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను పీడీ షంషీర్ అలీ, పీఈటీ రాజేందర్‌తోపాటు అధ్యాపకులు అభినందించారు.

మహాసభలను విజయవంతం చేయాలి

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 19 : ఈనెల 21 నుంచి 23 వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడు రోజులపాటు జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా కల్వకుర్తి కమిటీ సభ్యులు శనివారం కోరారు. కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఐద్వా రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పద్మ, జయమ్మ, నిర్మల, కృష్ణవేణి, అరుణ, సునీత, మయూరి తదితరులు ఉన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

ఊర్కొండ, అక్టోబర్ 19 : మండలంలోని మాధారం గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండాచూడాలని ఎంపీడీవో క్రిష్ణయ్య అన్నారు. శనివారం ఆయన సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యాటించి పలు సమస్యలను తెలుసుకొన్నాడు. అనంతరం గ్రామ పంచాయతీలో పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకొవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో లక్ష్మణ్‌నాయక్, ఏపీవో నర్సింహులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడి నియామకంపై హర్షం

చారకొండ, అక్టోబర్ 19: తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడిగా మండల కేంద్రానికి చెందిన చారకొండ వెంకటేశ్‌ను ప్రభుత్వం నియమించడంపై శనివారం సర్పంచుల సంఘం మాజీ మండలాధ్యక్షుడు నరేశ్‌నాయక్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతానికి చెందిన చారకొండ వెంకటేశ్ ఉస్మానియా యూనివర్శిటీలో చదువుకుంటూ తెలంగాణ ఉద్యమంలో క్రీయాశీలకంగా పని చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్‌లో మెంబర్‌గా ప్రకటించడం హర్షనీయమన్నారు.

రైతుభరోసాపై చేతులెత్తేయడం మోసం

వంగూరు, అక్టోబర్ 19 : వానకాలంలో రైతుభరోసాపై చేతులెత్తేయడం రైతులను మోసం